MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
TS-bPASS
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 27 -05-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## సాలీడ్వేస్ట్ మేనేజ్మెంట్ రిసోర్స్ పార్క్ సందర్శించిన కమీషనర్ బి.శరత్‌చంద్ర

**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ సాలీడ్వేస్ట్ మేనేజ్మెంట్ రిసోర్స్ పార్క్ కొత్వాల్‌గూడలో డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్(డీఆర్‌సీసీ), కంపోస్టు తయారీ కేంద్రాన్ని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సందర్శించి పరిశీలించారు. ప్రతి ఇంట్లో నుంచి సేకరించిన రోజువారి చెత్తలో వచ్చిన పోడి చెత్తను రీసైకిల్ చేసి రీయూస్ చేయాలన్నారు. తడి చెత్తతో కంపోస్టు తయారు చేసి మొక్కలకు సెంద్రియ ఎరువుగా ఉపయోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు నరేందర్, రాము, సిబ్బంది పాల్గొన్నారు.



## విత్తనాల కొనుగోలులో..

# అన్నదాతలు జర జాగ్రత్త...!

- పంట చేతికొచ్చే వరకు బిల్లులు భద్రం..!
- అపరిచితుల వద్ద కొంటే అంతే సంగతులు...!
- భూసార పరీక్షల ఆధారంగానే సాగు చేపట్టాలంటున్న నిపుణులు...!
- మార్కెట్లో కల్తీ విత్తనాలు,మందులు,ఎరువులు వాడితే పంటకు చేటు..!
- విత్తనాల కొనుగోలులో రైతులు జాగ్రత్తగా ఉండాలంటున్నా వ్యవసాయాధికారులు...!

7లో



## కుంగిన డ్రైనేజీ మ్యాన్‌హోల్స్...

**ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు, పాదాచారులు**

**మార్కండేయనగర్ కాలనీలో డ్రైనేజీల కారణంగా ఇబ్బందులు**




## సకాలంలో రోడ్డు పనులను ప్రారంభించి పూర్తి చేయాలి

**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ ఆల్ కాలనీస్ ఫెడరేషన్ సభ్యులు వినయ్‌రెడ్డి, నరేందర్‌బాబులు అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధంగూడ శ్రీనివాసనగర్ కాలనీలో నూతన సీసీ రోడ్డు పనుల కోసం 23 లక్షలు మంజూరైయ్యాయి. ఈ మేరకు నిధుల మంజూరు పత్రాన్ని కమీషనర్ శరత్‌చంద్రకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చొరవతో ఎప్పటికప్పుడు నిధులు మంజూరవుతు న్నాయన్నారు. అధికారులు సకాలంలో పనులను ప్రారంభించి పూర్తి చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, నివాసితులు, ఏసీఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

## డిగ్రీలో గోల్డ్ మెడల్ సాధించిన బొమ్మకంటి పూజ

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాల విద్యార్థిని బొమ్మకంటి పూజ బి.కాం లో గోల్డ్ మెడల్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ బి. మహేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం కళాశాలలో ప్రిన్సిపల్ బి. మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని బొమ్మకంటి పూజ ను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల చైర్మన్ డాక్టర్ వి. సుకుమార్ రెడ్డి పాల్గొని విద్యార్థినిని అభినందించి నగదు ప్రోత్సాహ బహుమతిని వారి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఇటీవల మహాత్మాగాంధీ యూనివర్సిటీ ప్రకటించిన గోల్డ్ మెడల్ జాబితాలో తమ మాతృశ్రీ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని బొమ్మకంటి పూజ బి.కాం కంప్యూటర్ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలను సాధించి యూనివర్సిటీ స్థాయిలో బంగారు పథకాన్ని కైవసం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకొని వారి కలలను సాకారం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి.మహేందర్ రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.




# అధికారులకు ఆస్తిపన్ను వసూలుపై ఉన్న శ్రద్ధ ప్రజాఅవసరాలను తీర్చడం లేదు





**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజా అవసరాలేమో సున్నా... ఆస్తి పన్నేమో మిన్న అన్నట్లు అధికారులు వ్యవహరిస్తున్నారని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట సోమవారం అల్కాపూర్ టౌన్‌షిప్ రోడ్‌నెంబర్ 4, 25 వార్డ మధ్యలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ మొదట్లో వేసిన చిన్నపాటి డ్రైనేజీ పైప్‌ల ద్వారా మురికి నీరు, వర్షపు నీరు సాఫీగా వెళ్లలేక బయటకు వెళ్లగక్కుతూ ప్రవహించడం వల్ల వీధులన్నీ మురిఆకి కుపమై దోమలకు నిలయం అవుతుందన్నారు. పై పెచ్చు ఖాళీగా ఉన్న ప్లాట్‌లలో చెత్తచెదారంతో నిండి ఉన్న కారణంగా వర్షం వలన తడిసి ముద్దగా మారి కంపు వాసన వెదజల్లుతూ అక్కడ కూడా దోమలకు నిలయమై విలయ తాండవం చేస్తున్నావన్నారు. మున్సిపల్ అధికారులు ఆస్తి పన్ను వసూలు మీద ఉన్న శ్రద్ధ ప్రజా అవసరాలు తీర్చడంలో చూపడం లేదన్నారు. రహదారులు మొత్తంగా దెబ్బతిని గుంతలమయంగా మారినా మున్సిపల్ అధికారులు గమ్మున ఉండడం ఇందుకు ఉదాహరణగా అన్నారు. వీధి కుక్కల బెడద తీవ్రంగా ఎదుర్కొంటున్నారన్నారు. జలమండలి లైన్‌మెన్‌ల బదిలీలు చేయనందున వారి ఇష్టానుసారం వ్యవహరిస్తూ నీటి సరఫరా చేస్తున్నారన్నారు. అధికారులు ప్రత్యేక దృష్టిసారించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, ఏర్పుల శ్రీకాంత్, సంఘం శ్రీకాంత్, యాలాల కిరణ్, భానుచందర్, సుమనళిని, చెరుకూరి బాలాజీ, రాజేంద్రప్రసా, కందాడ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# మర్రిగూడలో విచ్చలవిడిగా రేషన్ కార్డుల మంజూరు..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలో రేషన్ కార్డులను విచ్చలవిడిగా మంజూరు చేస్తున్నారని, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఇస్కిల్ల మహేందర్, కాంగ్రెస్ పార్టీ కుదాభక్షుల్లి గ్రామశాఖ కార్యదర్శి ఊరుపక్క జంగయ్య ఆరోపించారు.. ఈ నేపథ్యంలో సోమవారం మండల తహసీల్దార్ శ్రీనివాసులుకు వారు వ్రాత పూర్వకంగా పిర్యాదు చేశారు.. ఎలాంటి విచారణ చెయ్యకుండానే అనర్హులకు, ప్రభుత్వ ఉద్యోగులకు సైతం ఆర్ఐ రేషన్ కార్డులను మంజూరు చేశారని పిర్యాదులో పేర్కొన్నారు.. గ్రామంలో పైరవీకారులకు, రాజకీయ తలపండులకు ఎలాంటి విచారణ చెయ్యకుండా ఎలా రేషన్ కార్డులను మంజూరు చేస్తారని ప్రశ్నించారు.. ఈ ఒక్క గ్రామమే కాకుండా మండలంలో చాలా గ్రామాలలో ఇదే తంతు జరుగుతుందని ఆరోపించారు.. కొంతమంది రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే, ఎన్నో ప్రభుత్వ పథకాలు పేదలకు అందకుండా పోతున్నాయన్నారు. అవినీతి జరగకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుంటే, వాటిని తుంగలో తొక్కుతూ నిర్లక్ష్యం వహిస్తున్న మర్రిగూడ ఆర్ఐపై ప్రజలు మండిపడుతున్నారు.. క్షేత్ర స్థాయి పరిశీలన చెయ్యకుండా రేషన్ కార్డులు ఎలా మంజూరు చేస్తారంటున్నారు.. ఇదే ఇలా ఉంటే వెలుగులోకి రానివి ఇంకా ఎన్ని ఉన్నాయో అంటున్నారు అర్జీదారులు.. అడ్డదారుల్లో సాధించే ఈ రేషన్ కార్డుల వల్ల అటు ప్రభుత్వానికి, నిజమైన లబ్ధిదారులకు మోసం చెయ్యడమే నంటున్నారు..వెంటనే విచారణ జరిపి సదరు ఆర్ఐపై చర్యలు తీసుకొని, అనర్హత కలిగిన రేషన్ కార్డులను తొలగించాలని పిర్యాదుదారులు కోరారు..




**విచారణ జరిపి చర్యలు తీసుకుంటాము- తహసీల్దార్ మర్రిగూడ...**

పిర్యాదు స్వీకరించిన మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, పిర్యాదులో ఉన్న అంశాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని, నిజమని తేలితే రేషన్ కార్డులను రద్దు చేస్తామన్నారు.. ప్రజల దృష్టికి వచ్చే సమస్యలను తనకు నేరుగా తెలుపవచ్చున్నారు..

# బాలల హక్కుల కోసం ఎంవియప్ అలుపెరుగని పోరాటం





**నూతనకల్( క్రైమ్ మిర్రర్):** పిల్లలందరూ బడిలో ఉన్నప్పుడే బాలల హక్కులు రక్షించబడతాయని రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు, ఎంవి ఫౌండేషన్ జాతీయ కోఆర్డినేటర్ రెగట్టే వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం నూతనకల్ మండల కేంద్రంలోని ఉమాదేవి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఎంవీ ఫౌండేషన్ సామాజిక కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల కార్మిక నిర్మూలన కోసం ఈ ప్రాంతంలో అనేక చైతన్య కార్యక్రమాలు నిర్వహించామని, పిల్లలు బడిలో ఉండాలనే రాజీలేని సిద్ధాంతంతో అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. బాల్యవివాహాల నిర్మూలన కోసం కార్యకర్తలు ప్రతి గ్రామంలో ఎంవీ ఫౌండేషన్ కార్యకర్తలు కళాబృందంగా ఏర్పడి వీధి నాటకం వేసి ప్రజలలో చైతన్యం నింపి గ్రామస్తులు , యువకులు అధికారులు ఉపాధ్యాయుల సహకారంతో బాల్యవివాహాల నిలుపుదల చేశారని తెలిపారు. బాలల హక్కుల కోసం ఈ ప్రాంతంలో జరిగిన చైతన్య కార్యక్రమాలను వివిధ ప్రాంతాలలో అమలు చేశామని తెలిపారు. ఎంవీ ఫౌండేషన్ మాజీ జిల్లా కోఆర్డినేటర్ ఇ.వెంకటేష్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం యువత పాదయాత్రలు చేసి పిల్లలు ఉండాల్సిన సరైన చోటు పాఠశాలలే అని,పేదరికం పోవాలంటే పిల్లలందరూ చదువుకొవాలని నమ్మి ప్రజలను చైతన్యవంతం చేయడంలో కార్యకర్తలు చేసిన కృషి అమోఘమని తెలిపారు.ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేసిన కార్యకర్తలను ముఖ్య అతిధులు శాలువా మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈనాటి కార్యక్రమంలో ఎంవీ ఫౌండేషన్ మాజీ మండల కోఆర్డినేటర్ పులిగుజ్జు.రామచంద్రయ్య, చిప్పలపెల్లి రవి,రాంపాక విజయ్ కుమార్, దండ సరేందర్ రెడ్డి,సురారపు వెంకన్న, రాజు,అంజయ్య, దామోదర్ నాయక్, పి.శ్రీనివాస్, ఎం.నాగయ్య, బి.నాగయ్య, గౌసియా, చైతన్య, రుజీనా, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ దాడి



**30 వేల రూపాయలు లంచం తీసుకుంటూ సబ్ రిజిస్ట్రార్ అరుణ, డాక్యుమెంట్ రైటర్ అడ్డంగా దొరికిన ఘటన**

**ఖమ్మం, క్రైమ్ మిర్రర్ :**ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సోమవారం ఏసీబీ అధికారులు అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు. రిజిస్ట్రేషన్ సంబంధిత పనులకు లంచం తీసుకుంటూ సబ్ రిజిస్ట్రార్ అరుణ, డాక్యుమెంట్ రైటర్ ఇద్దరూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. వీరిద్దరూ రూ.30,000 లంచం తీసుకుంటూ ఏసీబీకి అడ్డంగా దొరికారు. సమాచారం అందుకున్న అనంతరం ఏసీబీ అధికారులు కార్యాలయంలో సోదాలు నిర్వహించి వారి వద్ద నుంచి ఆధారాలతో పాటు డబ్బును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టి, అవినీతి ఆరోపణలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నక్సలిజం బాటపట్టిన యువతి .. ఎన్‌కౌంటర్‌లో ముగిసిన జీవితము!

**షాద్‌నగర్‌కు చెందిన వన్నాడ విజయలక్ష్మి అలియాస్ భూమిక చత్తీస్‌గఢ్‌లో మృతి**



**క్రైమ్ మిర్రర్, రంగారెడ్డి జిల్లా:** నక్సలిజం బాటలో పయనించి, చివరకు పోలీస్ ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయిన సంఘటన రంగారెడ్డి జిల్లాలో కలకలం రేపుతోంది. షాద్‌నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండలం వేములనర్వ గ్రామానికి చెందిన వన్నాడ విజయలక్ష్మి అలియాస్ భూమిక (32) చత్తీస్‌గఢ్‌లో జరిగిన ఆపరేషన్ కగార్‌లో మృతి చెందినట్లు సమాచారం. విజయలక్ష్మి చిన్నతనంలోనే తల్లి రాధమ్మను కోల్పోయింది. స్థానికంగా పదో తరగతి వరకు చదివిన ఆమె, ఇంటర్‌ను ప్రైవేట్ పాఠశాలలో పూర్తి చేసి, డిగ్రీని మహబూబ్‌నగర్‌లోని ఎన్టీఆర్ మహిళా కళాశాలలో పూర్తిచేసింది. అనంతరం హైదరాబాద్‌లోని నిజాం లా కాలేజ్‌లో ఎల్‌ఎల్‌బీ చేస్తూ విద్యార్థి ఉద్యమాల్లో చేరింది. ఉద్యమ భావజాలం ఆకర్షణతో అజ్ఞాతంలోకి వెళ్లిన ఆమె, ఇంటిని, గ్రామాన్ని వీడి నక్సల్ ఉద్యమంలో చేరినట్టు చెబుతున్నారు. పన్నెండు సంవత్సరాలుగా ఎటువంటి సమాచారం లేకుండా ఉన్న విజయలక్ష్మి, చివరకు ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిందన్న వార్త కుటుంబ సభ్యులు, గ్రామస్థులను షాక్‌కు గురిచేసింది. ఒకప్పుడు గ్రామంలో చిన్నపిల్లలకు ఉచితంగా ట్యూషన్లు చెప్పిన విజయలక్ష్మి%ౌ% ఉద్యమ కోసమే చివరి ఊపిరి విడిచిందన్న నిజం ఆవేదన కలిగిస్తోంది. కుటుంబం, సమాజం, ఊరు అన్నింటినీ వీడి విప్లవ మార్గాన్ని ఎంచుకున్న ఆమె జీవితం శోకాంతంగా ముగిసింది.

# పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడం అభినందనీయం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నిరుపేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించడం అభినందనీయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. సోమవారం తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామ సమీపంలో పేద ముస్లిం మైనార్టీ విద్యార్థులకు ఉచిత విద్యను అందించే జామియా ఇస్లామియా దారుల్ ఉలూమ్ కైసర్ ఉర్దూ పాఠశాల భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సమాజంలో ఖరీదు అవుతున్న విద్యను విద్యార్థులకు ఉచితంగా అందించేందుకు ముందుకు వచ్చిన పాఠశాల ప్రిన్సిపల్ మౌలానా అబ్దుల్ కరీం షా ఖాద్రి ని ఆయన అభినందిస్తూ స్వచ్ఛంద సంస్థలు పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, నాయకులు నరసింహ, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.




# ఊసరవెల్లి రాజకీయాలు మానుకోండి

**టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్**



**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** మహాదే పూర్ మండలంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ స్పందించి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పై ఆరోపణలు చేసిన కాంగ్రెస్ నాయకులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ.. మహాదేవ్ పూర్ మండలంలోని కొందరు కాంగ్రెస్ నాయకులు అధికారం ఎక్కడుంటే అక్కడ వాలిపోయి. ఊసరవెల్లిలా రంగులు మార్చి, తిన్నింటి వాసాలు లెక్కపెట్టే చందంగా వ్యవహరిస్తున్నరాని జరిగే వ్యవహారం అంత ప్రజలు గమనిస్తున్నారని.. గతంలో పుట్ట మధు ప్రోత్బలంతో అధికారాన్ని అనుభవించి. ఇప్పుడు గతాన్ని మరచి విమర్శలు చేయడం తగదని ఇలాంటి వారు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో తెలియదని సదరు నాయకులని ఆ పార్టీ వారు కూడా నమ్మవద్దని, పుట్ట మధును విమర్శించి మెప్పు పొంది మళ్ళీ పదవుల కోసమే ఇదంతా చేస్తున్నారని.. విమర్శలు మానుకొని ఎలక్షన్ సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీల అమలుపై నియోజకవర్గ ఎమ్మెల్యే ( మంత్రి శ్రీధర్ బాబు..)పై ఒత్తిడి తీసుకువస్తే ప్రజలు హర్షిస్తారని కిరణ్ అన్నారు.



## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లపంపిణీ

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి నియోజకవర్గ లోని తలకొండపల్లి మండలం రంగారెడ్డి జిల్లా వెంకటాపూర్, చెన్నంపల్లి గ్రామాల్లో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గర్భిణీ స్త్రీలకు కిట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఢిల్లీ నిరంజన్, మస్క వెంకటయ్య, భాషలోని మల్లేష్, అంజయ్య యాదవ్, గ్రామంలోని ఆశ వర్కర్లు, గర్భిణీ స్త్రీలు తలకొండపల్లి శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు గర్భిణీ స్త్రీలకు పలు సూచనలు చేశారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి వెంకటేష్ సహకారంతో గ్రామీణ ప్రాంత గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణ కోసం మెడికల్ కిట్లు అందజేస్తున్నట్లు వారు చెప్పారు.

## సమయపాలన పాటించాలి..!

- ప్రజావాణి అర్జీల సమస్య పరిష్కరించాలి..!
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్...!



**క్రైమ్ మిర్రర్/ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ప్రజావాణికి హాజరయ్యే జిల్లా అధికారులు సమయపాలన పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర లతో కలసి ప్రజల నుండి వచ్చిన అర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారులు సమయపాలన పాటిస్తూ తమ సిబ్బంది కూడా కార్యాలయ సమయానికి హాజరు అయ్యేవిధంగా మార్గదర్శకాలను సూచించాలన్నారు.ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి సమస్యల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలని ఆయన అధికారులకు సూచించారు.ప్రజావాణిలో రెవెన్యూ, భూ సర్వే,పౌరసరఫరాలు, హౌసింగ్,పెన్షన్లు, గ్రామీణ,పోలీస్, పంచాయతీ రాజ్ కు సంబంధించి (125) అర్జీలు వచ్చాయని ఆయన చెప్పారు. దీనిలో ఆయా శాఖల, అధికారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

# బట్టీ చదువులు భవిష్యత్తుకు చేటు

### బట్టీ చదువులు వద్దు- ఆత్మస్థైర్యాన్ని నింపే చదువులు ముద్దు!

**అనంతపుర్, మే 26(క్రైమ్ మిర్రర్):** ఈ రోజుల్లో చదువు అనేది పిల్లల జీవితాల్లో ఓ భయంగా, ఓ భారం గా, ఓ పోటీగా మారిపోయింది. “పాస్ అవ్వాలి, ర్యాంక్ రావాలి, ఉద్యోగం రావాలి, అప్పుడే జీవితం సెటిల్” అనే ఒకే విధమైన లక్ష్యంతో నడుస్తున్న విద్యా వ్యవస్థ, నిజమైన విజ్ఞానాన్ని కాకుండా మార్కులను మాత్రమే అంగీకరించే విధంగా రూపాంతరం చెందుతోంది.. చిన్నచిన్న పిల్లలకే మోయలేని బ్యాగుల బరువులు చిన్న తనంలోనే నడుము వంగిపోయి అవస్థలు పడడం, చదువుల ఒత్తిడితో చిన్నతనంలోనే కంటి చూపు మందగించడం నేటి పిల్లలకు శాపంలా మారింది. ఈ దృష్టికోణం యువతను చదువు పట్ల అసహనంతో నింపుతుంది. చదువు అనేది జీవన నైపుణ్యాన్ని కల్పించాలి కానీ ఒత్తిడిని పెంచకూడదు. కానీ ఈ రోజు పరిస్థితి చూస్తే, చదువు విద్యార్థులకు భారం అయింది %–% అది భవిష్యత్తును నిర్మించక, నిస్సారంగా మారుస్తోంది. ఒక విద్యార్థి పరీక్షలలో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణత సాధిస్తాడు కానీ అతనికి జీవితంలో ఎదురయ్యే చిన్న సమస్యలను కూడా ఎదుర్కొనే ధైర్యం ఉండదు అలా చాలా మంది విద్యార్థులు నేటి సమాజంలో చదువులో రాణిస్తున్నారు కానీ జీవితంలో విఫలమవుతున్నారు, ఇది మన విద్యావిధానానికి పెను సవాలుగా మారింది బట్టీ చదువు అంటే ఏమిటి? బట్టీ చదువు అనేది అవగాహన లేకుండా పాఠ్యాంశాలను యాంత్రికంగా గుర్తుపెట్టుకోవడం. ఇది చిన్నపాటి మెమరీ గేమ్ మాత్రమే. దాన్ని పరీక్షలో వాంతి చేసి బయటపెడతారు. తరువాత మిగలేది? శూన్యం! ఈ పద్ధతిలో చదివిన విద్యార్థులు జీవితంలోని అసలైన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేరు. పరిచయ సమస్యలు, ఆచరణలో ఎదురయ్యే సవాళ్ళను తట్టుకోలేరు. దీని వలన వారు మరింత అస్థిరతకు లోనవుతారు. బట్టీ చదువు దుష్పరిణామాలు: ఆత్మవిశ్వాస లోపం: చదివినది అర్థం కాకపోవడం వల్ల నిర్ధారణ లేకుండా ఒక నిర్ణయానికి రావడం , ఆత్మవిశ్వాసంతో నిర్ణయాలు తీసుకోలేకపోవడం సొంత తెలివి ఉపయోగించలేరు : ప్రశ్నల వెనుక ఉన్న భావాన్ని పట్టుకోలేరు, స్వతంత్రంగా ఆలోచించలేరు. సృజనాత్మకత లోపించడం: కొత్తగా ఆలోచించగల శక్తి లేకుండా తయారవుతారు సమస్యలపై స్వయం నిర్ణయం తీసుకునే ధైర్యం లేకుండా మారతారు. మానసిక ఒత్తిడి: మార్కుల భయం, తల్లిదండ్రుల అంచనాలు, సమాజపు వత్తిడితో మానసిక స్థైర్యం కోల్పోతున్నారు. అయితే చదువుకి అసలైన అర్థం ఏమిటి?


విద్య అంటే... మంచి వ్యక్తిగా తయారవడం ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడం జీవిత సమస్యలకు పరిష్కారం చూపగలగడం విద్య అంటే “జ్ఞానం ,ఆచరణ , ఆత్మస్థైర్యం”. ఇది ఏదో పుస్తక జ్ఞానంతో పరిమితం కాక, జీవితాన్ని అర్థం చేసుకునే దిశలో ఉండాలి.

**నిజమైన విద్య ఎలా ఉండాలి?**

**అభిరుచి ఆధారంగా కోర్సులు:**

ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేకమైన ప్రతిభ ఉంటుంది. అందరినీ ఒకే






తాటిపై కట్టే ప్రయత్నం కాకుండా, ప్రతి ఒక్కరి ఆసక్తిని గుర్తించి, దాన్ని అభివృద్ధి చేసేలా విద్యావిధానం ఉండాలి.

**జీవిత విద్య :**

పిల్లలకు పరీక్షల్లో ఉత్తీర్ణతకన్నా ముందుగా, జీవనంలో ఎలా నడవాలో నేర్పించాలి. ఆత్మస్థైర్యం, క మ్యూ ని కే ష న్ ,



నిర్ణయాలు తీసుకునే శక్తి వంటి జీవన నైపుణ్యాలు ప్రధాన పాత్ర పోషించాలి.

**ప్రయోగాత్మక విద్య :**

పుస్తకాల నుంచి కన్నా, అనుభవ పూర్వకంగా క్షేత్ర స్థాయిలో స్వయంగా నేర్చుకునే పాఠాలే విద్యార్థులలో గొప్ప ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తాయి , దీర్ఘకాలికంగా గుర్తుండే అవకాశం వుంది, జీవితంలో సమస్యల సాధనకు కూడా ప్రయోగాత్మక విద్య ఎంతో సహాయ పడుతుంది

**విలువలతో కూడిన విద్య:**

విద్యార్థులలో నైతికత, మానవత, సానుభూతి వంటి విలువలు పాఠ్యాంశాలతో పాటు మిళితమై ఉండాలి. మార్కుల కన్నా మానవతా విలువలు వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దుతాయి.

**తల్లిదండ్రులు తెలుసుకోవాల్సింది:**

మార్కులు జీవితాన్ని నిర్వచించవు. పిల్లలు మంచి మార్కులు,ర్యాంక్ సాధించకపోయిన వారిని నిందించకండి. వారి లోపాలను గుర్తించి, మానసికంగా వారిలో ధైర్యాన్ని. విశ్వాసాన్ని నింపాలి అదే తల్లిదండ్రులు వారి పిల్లలను నిజమైన విజేతలగా తీర్చిదిద్దడానికి దోహదపడుతుంది

**ఉపాధ్యాయులు ఆలోచించాల్సింది :**

మీరు బోధించేది పాఠ్యాంశం మాత్రమే కాదు, ఓ జీవన దిశ. విద్యార్థుల్లో ఆలోచన, ప్రశ్నించే ధైర్యం, విశ్లేషణ, జ్ఞానాన్ని వినియోగించే నైపుణ్యాన్ని పెంపొందించాలి. మార్కులు పొందే విద్యార్థులు కాక, మార్గదర్శకులు తయారు చేయండి.

**విద్యార్థులు గుర్తుంచుకోవాల్సింది :**

మీరు చదివేది పుస్తకం కాదు %–% ఒక జీవితాన్ని నిర్మించే సాధన. మార్కులు మీ విజయాన్ని నిర్వచించవు. మీరు ఎంతగా సమస్యలను అర్థం చేసుకుని, వాటిని ఎదుర్కొనే ధైర్యాన్ని పెంచుకుంటారో, అదే మీ నిజమైన విజయానికి మూలం. ఈ మార్పు: కుటుంబం నుంచి పాఠశాల నుంచి విద్యావిధానం నుంచి మాత్రమే కాక ప్రధానంగా అందరి మనసుల నుంచి రావాలి.పిల్లలకు భయాన్ని కాదు, లక్ష్యం వైపు నడిపించే ధైర్యాన్ని కలిగించే చదువు అవసరం. జి. అజయ్ కుమార్ వ్యక్తిత్వ వికాస నిపుణులు

# రోజు కూలీ 600 రూపాయల కోసం, 200 రోజుల పని దినాల కోసం ఈనెల 30న కలెక్టరేట్ వద్ద ధర్నాకు వందలాదిగా తరలి రండి




**చౌటుప్పల్, మే 26(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులకు రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని ఈ నెల 30న కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాకు వందలాదిగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులు తరలి రావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చౌటుప్పల మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని మందోల్లగూడెం, దర్మోజిగూడెం గ్రామాలలోని ఉపాధి హామీ పని ప్రదేశాలను సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు వారం వారం డబ్బులు చెల్లించకపోతే తమ కుటుంబాలను ఏ విధంగా పోషించుకుంటారని ప్రశ్నించారు. పేరుకు ప్రభుత్వము రోజు కూలీ 307 రూపాయలు నిర్ణయించిన 150 నుండి 230 రూపాయలు దాటడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా కొలతలతో సంబంధం లేకుండా నిర్ణయించిన రేటు కాకుండా రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 6 కోట్ల పని దినాలు అవసరము ఉంటే మోడీ ప్రభుత్వం 3 కోట్ల పని దినాలు మంజూరు చేస్తే మరి మిగతా రోజులు కార్మికులు ఏమి పని చేయాలని నర్సింహ ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్రంలోని మోడీ ప్రభుత్వము సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను గ్రామాలతో పాటు పట్టణాలలో కూడా అమలు చేయాలని కోరారు. ఉపాధి హామీలు ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులను, ఫీల్డ్ అసిస్టెంట్లను భర్తీ చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వానికి సూచించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు మాట్లాడుతూ పని ప్రదేశంలో తాగడానికి నీళ్లు, నీడ కోసం టెంట్, పని ప్రదేశంలో గాయపడితే చికిత్స అందించడానికి మెడికల్ కిట్టు తక్షణమే ఏర్పాటు చేయాలని అన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి వారికి పని కల్పించాలని, నూతన జాబులు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో గాయపడితే రోజు కూలీ కట్టి ఇవ్వాలని, చనిపోతే 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, వాచర్సును, మెట్లను గుర్తించి అర్హత కలిగిన వారందరికీ ఫీల్డ్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ ఇవ్వాలని వీటి సాధన కోసం ఈనెల 30న నిర్వహిస్తున్న కలెక్టరేట్ ధర్నాలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బొజ్జ బాలయ్య, జిఎంపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కొండె శ్రీశైలం, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు యాట ముత్యాలు, జంగం అంజయ్య , పెంటారెడ్డి, సిఐటియు నాయకులు కొంతం శ్రీనివాస్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ చెనబోయిన జ్యోతి, ఉపాధి హామీ కార్మికులు యాదిరెడ్డి, అంజయ్య, పగిళ్ల అనుజ, నీళ్ల కావ్య, యాట బక్కయ్య, గంట సప్న, నీళ్ల రేణుక, కవిత, సప్పిడి రాములమ్మ, అంజమ్మ, బుచ్చమ్మ, జంగమ్మ, జ్యోతి, సప్పిడి కృష్ణారెడ్డి, యాట ఎట్టయ్య, నీళ్ల యాదగిరి, జే శ్రీలత, వై పద్మ, అనిత, నిర్మల, శంకరమ్మ, అనసూయ, మంగ, బుచ్చమ్మ, సునీత, అమృత, పద్మ, ఇంద్ర, లావణ్య, శైలజ, జయమ్మ, వసంత తదితరులు పాల్గొన్నారు.




## నూతనంగా బాధ్యతలు చేపట్టిన కూకట్ పల్లి ఏసీపీ రవి కిరణ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన శేరి సతీష్ రెడ్డి

**కూకట్ పల్లి, మే 26 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి ఏసీపీ గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న రవి కిరణ్ రెడ్డి ని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, అరవింద రెడ్డి, ఫణీంద్ర, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల మైకేల్, రేష్మ, దేవ సహాయం, రవి, శేషగిరి నాయుడు, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, ప్రసాద్, కొమ్ము బాబు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ కు స్థలము, భవనం కేటాయించాలి

**కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గ సభ్యులు సిటీ టైగర్ రమణకి వినతి పత్రం అందజేత**

**కూకట్ పల్లి, మే 26 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ కార్యాలయానికి భవనము ఏర్పాటుకు ఖాళీ స్థలం, భవన నిర్మాణం కొరకు నిధులు కేటాయించేలా మీ సహాయ సహకారాలు కావాలని కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గ సభ్యులు సిటీ టైగర్ పి.వి రమణను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిటీ టైగర్ పి.వి.రమణ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలికి తీసి పరిష్కార మార్గాలను సూచిస్తూ ప్రజలతో మమేకమైన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు అధికారికంగా ప్రెస్ క్లబ్ స్థలము, భవన నిర్మాణం ఏర్పాటు ఖచ్చితంగా జరగాలని, అలాగే నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు, వి.సుజాత, మీడియా కన్వీనర్ దుర్గాప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం. లక్ష్మి, ఈసీ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, కర్ణ కుమార్, అనిల్ కిషోర్, బాబీ కాంత్, వినీల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలు అమలు అయ్యే వరకు ప్రజల పక్షాన పోరాడుతా

- కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్ దే
- నిరుపేద ఆడబిడ్డలకు అండగా కల్యాణలక్ష్మి, షాధముబారక్
- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**బాలానగర్, మే 26 (క్రైమ్ మిర్రర్) :**తెలంగాణ రాష్ట్రంలో పేదింటి ఆడబిడ్డల వారి వివాహాలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న కల్యాణలక్ష్మి, షాధీముబారక్ కొండంత అండగా నిలుస్తోందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ మండలం ఎమ్మార్వో శ్రీనివాస్ రావు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను 50మంది లబ్ధిదారులకు సోమవారం ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ తో కలిసి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీలు అమలయ్యేదాకా ప్రజల పక్షాన పోరాడుతానని ప్రజలకు హామీనిచ్చారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్ దేనని ఆయన అన్నారు. తులం బంగారం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఆర్ఐ నాగమణి, స్థానిక నాయకులు బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాజా(ఉమర్) సీనియర్ నాయకుడు మందడి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుంగిన డ్రైనేజీ మ్యాన్‌హెూల్స్...



**గండిపేట్(క్రైం మిర్రర్):** అధికారుల పర్యవేక్షణలోపం, సిబ్బంది పనితీరు కారణంగా ప్రజలు తరచు ప్రమాదాలకు గురవుతూ ఆసుపత్రుల పాలు అవుతున్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ మార్కండేయనగర్ కాలనీ ప్రధాన రహదారిలో అనేక డ్రైనేజీ మ్యాన్‌హెూల్స్ కుంగిపోయి ప్రమాదభరితంగా మారుతున్నాయి. ఈ దారి గుండా ప్రయాణించేందుకు వాహనదారులు, పాదాచారులు అవస్తలకు గురవుతున్నారు. నాసిరకంగా డ్రైనేజీ పనులు చేపట్టడంతో అవి తొందరగా కుంగిపోతున్నాయని స్థానికులు వెల్లడిస్తున్నారు. అభివృద్ధి పనులు జరిగే సమయంలో అధికారుల పర్యవేక్షణ లేని కారణంగా కాంట్రాక్టర్లు తమ ఇష్టానుసారం ఎలా పడితే అలా డ్రైనేజీలను ఏర్పాటు చేశారన్నారు. దీంతో అవి కాస్తా కుంగిపోయి డ్రైనేజీ నీరంతా రోడ్లపై ప్రవహిస్తుందన్నారు. రాత్రి సమయంలో దారి గూండా వెళ్లే వాహనాలు కుంగిన డ్రైనేజీని గమనిచకుండా అందులో పడి ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుంగిన డ్రైనేజీలకు మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు.

**పట్టించుకోని అధికారులు...**

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ మార్కండేయనగర్ కాలనీలో కుంగిపోయిన మ్యాన్‌హెూల్స్ ప్రమాదకరంగా ఉన్నాయని అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసిన స్పందించడం లేదని స్థానికులువాపోతున్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. ఫిర్యాదులు చేస్తే ఇది తమ పరిధి కాదని, మా సెక్షన్ కాదని, మా శాఖ కాదని ఇలా బొంకుతూ పోతున్నారు తప్ప ఏ ఒక్కరు కూడా సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం లేదని వెల్లడిస్తున్నారు.

## వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**పెన్ నాలా డీసిల్టింగ్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి, మే 26 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ నుండి గురు గోవింద్ సింగ్ కాలనీ వరకు ఉన్న ఓపెన్ నాలా పూడిక తీత (డీసిల్టింగ్) పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఎఈ శ్రావణి తో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఓపెన్ నాలా పూడికతీత పనులను మాన్సూన్ కు ముందుగానే పూర్తిచేస్తామని అన్నారు. ఇప్పుడే పూడిక తీత పనులను త్వరితగతిన పూర్తిచేస్తే వర్షాకాలంలో వచ్చే వరద నీరు అంతా సజావుగా దిగువకు వెళ్ళిపోతుంది కాబట్టి లోతట్టు ప్రాంతలవారికి ఇబ్బంది లేకుండా ఉంటుందని అన్నారు. పూడికతీత పనులు సకాలంలో పూర్తి చేసి వరద నీరుతో కాలనీలు ముంపుకు గురవ్వకుండా చూడాలని అధికారులకు సూచించారు. రానున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక




శ్రద్ధ పెట్టాలని, జిహెచ్ఎంసి అధికారులు, మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని తెలియచేసారు. కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, ముజీబ్, రాజు గౌడ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, జి.ఎచ్.ఎం.సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకి వ్యాఖ్యలు అర్థరహితం

**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** సమానత్వం భారత రాజ్యాంగంతోనే సాధ్యమని రాజ్యాంగంలో 70 శాతం హిందూ సనాతన ధర్మాలు ఉన్నాయని పేర్కొన్న ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎక్కువసార్లు ఒక వర్గం మెప్పు కోసం రాజ్యాంగాన్ని ఎందుకు సవరణ చేశారో ముందుగా సమాధానం చెప్పాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి రాముడిని దళితులకు దూరం చేస్తుందని చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని రాముడు లేడని రామాయణం అంత మిథ్య అని రామసేతు సముద్రంలో ఏర్పడిన ఒక రాయి లాంటిదని సుప్రీంకోర్టులో కేసు వేసి పదుల సంఖ్యలో న్యాయవాదులను మార్చి హిందువుల మనోభావాలతో ఆడుకున్న పార్టీ కాంగ్రెస్ అనే విషయం మరచిపోయి భద్రాచలం పోగానే రాముడి మీద చేసిన అనుచిత వ్యాఖ్యలకు ప్రాయశ్చిత్తం కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. జైశ్రీరామ్, జైసీతారామ్ అనే నినాదం బిజెపి సొంతం చేసుకుంటుందన్న మాటల్లో నిజం లేదని కాంగ్రెస్ అధిష్టానం ఒకరికొకరు ఎదురుపడ్డప్పుడు జైశ్రీరామ్, జై సీతారామ్ అని పలకరించుకుంటే బీజేపీకి ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు.వంద ఎలుకలను తిన్న పిల్లి తీర్థయాత్రలు చేసినట్టు అద్దంకి దయాకర్ వ్యాఖ్యలు ఉన్నాయని ఏద్దేవా చేశారు.

## రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థినికి ఎస్పి అభినందన

**నూతనకల్( క్రైమ్ మిర్రర్):** విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని కృషి చేస్తే ఏదైనా సాధించవచ్చు అని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదుగుతారని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. పదవ తరగతి అనంతరం నిర్వహించే రాష్ట్రస్థాయి పాలిసెట్ నందు రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన నూతనకల్ మండలం మిర్యాల గ్రామానికి చెందిన విద్యార్థిని శ్రీజ ను సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ నరసింహ ఐపీఎస్ అభినందించారు. విద్యార్థులు పాఠశాల దశ నుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని కష్టపడి చదవాలని అన్నారు. 10వ తరగతి తర్వాత ఎంచుకునే లక్ష్యం విద్యార్థులను ఉన్నతమైన గమ్యం వైపు నడిపిస్తుంది, ఇష్టమైన రంగంలో రాణించడానికి, మంచి భవిష్యత్తుకుచి పునాది అవుతుంది అన్నారు. గురువుల సూచనలు పాటిస్తూ, తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని అన్నారు. వివిధ రంగాల్లో దేశాభివృద్ధికి కృషి చేసిన గొప్ప వ్యక్తుల జీవిత విజయాలను స్ఫూర్తి తీసుకోవాలని తెలిపినారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్న కుమార్, విద్యార్థిని తండ్రి మధుసూధన్ రావు, స్నేహితులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.



## పాపిరెడ్డి నగర్ కు కేశవరెడ్డి మృతి తీరని లోటు

**బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి**

**కూకట్ పల్లి, మే 26 (క్రైమ్ మిర్రర్) :** కేశవరెడ్డి మృతి తీరని లోటు అని పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి తెలిపారు. బస్తీలోని శ్రీశ్రీశ్రీ వీరంజనేయ శివాలయం ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తూ, ఆలయ కమిటీ మాజీ చైర్మన్గా విధులు నిర్వహించిన కేశిరెడ్డి కేశవ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు ఆదివారం ఆలయ ప్రాంగణంలోని కమిటీ హాల్ ముందుగల (రోడ్ నెంబర్ 15 సి బ్లాక్) లో సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చంద్ర రెడ్డి హాజరై కేశవరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి కేశవరెడ్డి చేసిన సేవలను కొనియాడుతూ నివాళులర్పించారు. కార్యక్రమంలో బస్తీ వెల్ఫేర్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భగవంతు రెడ్డి, క్యాషియర్ నరసింహులు, .కె.వి. రాజు, ఏ భూపాల్ రెడ్డి, జి లక్ష్మీకాంత్ రెడ్డి, ఏ ప్రభాకర్, హనుమంత రెడ్డి, తిరుపతిరెడ్డి, తాటి కిరణ్, శంకర్ రెడ్డి, రాజయ్య, వనం ఆంజనేయులు, మల్లేష్ మేస్త్రి, శంకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఐలయ్య. భాస్కర్ గుప్తా. ఎస్ నర్సిరెడ్డి. శ్రీకాంత్ రెడ్డి చారి, మహేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, శివ గౌడ్, రాము, కృష్ణారెడ్డి, శరత్ రెడ్డి, టి అంజనేయులు, మల్లికార్జున్, జగన్మోహన్ రెడ్డి, లక్ష్మి, అరుణ, ఇతర పెద్దలు బస్తీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ పల్లి - ఫతేపూర్ రోడ్డు బాగుచేయాలని ప్రజాదర్బార్ లో ఫిర్యాదు చేసిన సేవా ఫౌండేషన్

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి** శంకర్ పల్లి నుండి ఫతేపూర్ రోడ్డు మరమ్మతులు చేయలేక పోవడంతో ప్రజల ప్రాణాలు పోతున్నాయని, పాలకులు, అధికారులు స్పందించడం లేదని చేవెళ్ల ఆర్ డి ఓ కార్యాలయంలో ప్రజా దర్బార్ లో భాగంగా ఫిర్యాదు చేసిన సేవా ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్.నరేష్ కుమార్.



# ఈనెల 30న కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయండి



**భువనగిరి, మే 26(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 30న కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య పిలుపునిచ్చారు. సోమవారం భువనగిరి మండల పరిధిలోని నందనం, అనాజిపురం గ్రామాల్లోని ఉపాధి హామీ పని ప్రదేశాలను సందర్శించిన అనంతరం కార్మికులను ఉద్దేశించి అంజయ్య మాట్లాడుతూ 2005లో అనేకమంది వ్యవసాయ కార్మికులు వామపక్ష పార్టీ ప్రజా సంఘాల పోరాట ఫలితంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టము ఏర్పడితే నేటి బిజెపి మోడీ ప్రభుత్వం చట్టాన్ని ఎత్తివేయాలను కుంట చేస్తుందని ఈ కుట్రలను కార్మికులు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 100 రోజుల నుండి 200 రోజుల వరకు పని దినాలను కల్పించాలని, రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని, పని ప్రదేశంలో నీడ కోసం టెంటు, తాగడానికి నీళ్లు, మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని, దరఖాస్తు చేసుకున్న వారికి జాబ్ కార్డుతో పాటు పని చూపించాలని, వారం వారము చేసిన పనికి డబ్బులు చెల్లించాలని, ఖాళీగా ఉన్న ఉపాధి హామీ సిబ్బందిని నియమించాలని, ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిర్వహిస్తున్న ధర్నాలలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని అంజయ్య కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, రైతు సంఘం జిల్లా నాయకులు ఎదునూరి మల్లేశం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఉపాధి హామీ కార్మికులు కొల్లూరి సిద్దిరాజు, సురివి పద్మ, అల్లంపల్లి భారతమ్మ, కదారి మల్లయ్య, బొల్లెపెల్లి బుచ్చమ్మ, సుగుణమ్మ,యండి. శాందిపాష , తెల్జురి బాలమ్మ, కంచం నీలమ్మ, షేక్ నజీమా, యాట సావిత్రి, యశోద, లక్ష్మమ్మ, రాణి, సత్తయ్య, పద్మ, శోభా, నాగరాణి, సుమలత, సరిత, జయమ్మ, పద్మ, అంసమ్మ, కృష్ణవేణి పాల్గొన్నారు.

# విత్తనాల కొనుగోలులో..అన్నదాతలు జర జాగ్రత్త...!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:**




వానలు కురుస్తుండడంతో రైతులు సాగుకు సన్నద్ధమవుతున్నారు.దేశానికి అన్నం పెట్టే రైతన్నకు ఒకటే ఆశ పంట దిగుబడి బాగా ఉండాలనుకుంటారు. దీనికి గాను రైతులు జర జాగ్రత్తలు పాటించాలని జిల్లా వ్యవసాయాధికారులు నరాచిన్తున్నారు. జాగ్రత్తలు తీసుకోకపోతే,తేరుకోలేని నష్టాన్ని చావు చూడవలసి వస్తుందని వ్యవసాయాధికారులు హెచ్చరిస్తున్నారు. ఏది మంచిదో,ఏది నకిలీదో అర్థం కాని విధంగా విత్తనాల ప్యాకెట్స్ ఉంటున్నాయని పేర్కొంటున్నారు.విత్తనాల బెడద రైతులకు సవాల్ గా మారింది. కొందరు కేటుగాళ్ల కారణంగా ఆరుగాలం శ్రమించి అరక దున్ని విత్తనాలు వేసిన అన్నదాతలకు అగచాట్లు తప్పడం లేదు.ప్రభుత్వ గుర్తింపు పొందిన దుకాణాల్లో మాత్రమే విత్తనాలు కొనాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. అంతేకాదు అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలను ఆచరించినప్పుడే, సాగులో సంపూర్ణ విజయం సాధ్యమవుతుంది. అనుకున్న దానికంటే ఎక్కువ దిగుబడులు సొంతం చేసుకోవచ్చు. వానకాలం సీజన్ ప్రారంభంలోనే రైతులు అప్రమత్తంగా ఉండి,సాగు మొదలు పెట్టాలి. ఏదో ఒక విత్తనాలు కొని,ఇచ్చి పచ్చి దుక్కిలో వేసుకుంటే,అవి మొలకలు రాక,అదును దాటిపోయి ఆ ఏడాది వ్యవసాయమే ప్రశ్నార్థకం కావచ్చు. అందుకే అన్నదాతలు వ్యవసాయ పద్ధతులు పాటించాలని సూచిస్తున్నారు.

**మాయ,మాటలు(ఆఫర్లు) నమ్మొద్దు..!**

వర్షాలు కురిస్తే చాలు రైతులలో హడావుడి మొదలవుతుంది. రోహిణి కార్తిలో విత్తనాల కోసం రైతులు విత్తన డీలర్ల దుకాణాల వద్దకు పరుగులు పెడతారు. పలు విత్తన కంపెనీలు డీలర్లకు ఆఫర్లు ప్రకటిస్తాయి. వారి మాటలు నమ్మి మోసపోవద్దు. ఫోటోలు చూపించి, ఆఫర్ల ఆశ చూపి వివిధ పట్టణాలకు కంపెనీవారు రైతులను తీసుకుపోవడం, గ్రామాల్లో తిరుగుతూ,విత్తన ప్యాకెట్లు బుక్ చేసుకోవడం చేస్తుంటారు. వాటికి దూరంగా ఉండటం మంచిదని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.

**రైతన్నలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు....!**

గ్రామంలో కానీ, మండలంలో కానీ ప్రభుత్వ అనుమతులు ఉన్న దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలి.

రైతులు కొనే విత్తనాలకు సంబంధించిన రసీదు(బిల్లు)ను దుకాణుదారు నుంచి తప్పనిసరిగా తీసుకొని, భద్రపరుచుకోవాలి.

పంట దిగుబడి వచ్చే వరకు, పంట కాలం అయిపోయే వరకు బిల్లు రైతు దగ్గరనే భద్రపరుచుకోవాలి.

తీసుకున్న బిల్లు మీద విత్తన కంపెనీ పేరు,విత్తన రకం,బ్యాచ్ నెంబర్,లాట్ నెంబర్,ధర ఉండాలి.

విత్తన ప్యాకెట్ మీద తయారైన తేదీ,కాలం ముగిసిన (గడువు)తేదీలు సరిగా ఉన్నాయా లేవో సరిచూసుకోవాలి.

విత్తన సంచులు చిరిగినా, రంధ్రాలు ఉన్న,తడిసినా కొనుగోలు చేయొద్దు.విత్తన ప్యాకెట్లు నిల్వ ఉంచినప్పుడు తేమశాతం చూసుకోవాలి.

**బిల్లులపై దుకాణం ముద్ర ఉండేలా చూడాలి.**

**సమాచారం ఇవ్వండి...!**



**నవాబ్ పేట్ వ్యవసాయాధికారిణి జ్యోతి**

గ్రామాలలో తక్కువ ధరకు,ఎక్కువ ధరకు అమ్మే వారి వివరాలు మీకు అందుబాటులో ఉన్న వ్యవసాయ అధికారికి సమాచారం ఇవ్వాలి.పక్క జిల్లా,రాష్ట్రాల నుండి తీసుకొచ్చి,ఎవరైనా నకిలీ విత్తనాలు,లూజ్ విత్తనాలు అమ్మినచో సమాచారం ఇవ్వాలి.తొందరపడి లైసెన్స్ డీలర్ దగ్గర కాకుండా,ఇతరుల దగ్గర విత్తనాలు తీసుకొని ఇబ్బంది పడకూడదు.ముఖ్యంగా ఫర్టిలైజర్ దుకాణాల వద్ద రైతులకు అవగాహన కోసం బోర్డులు కూడ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



# మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా :** గుండాల మండలం సీతారాంపురం గ్రామంలో ఇటివలే మరణం చెందిన పెగ్గెపురం శేఖర్ కుటుంబాన్ని పోచమ్మ కాలనీ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయంగా 50116 రూపాయలు అందించారు. ఆ కుటుంబాన్ని ఇక ముందు కూడా మా కాలనీ వాసులు ఆర్థికంగా ఆదుకుంటామని ఏనికే సోమయ్య అన్నారు. పెగ్గేపురం శేఖర్ అకాల మరణంతో మృతి చెందిన వార్త విని స్పందించిన అక్షర స్కూల్ ప్రిన్సిపల్ మలిపెద్ది రాజిరెడ్డి పిల్లల చదువులను పదవ తరగతి వరకు బాధ్యతయుతంగా చదివిస్తానని హామీ ఇచ్చారు. యువకుడు పెగ్గెపురం శేఖర్ మరణంతో ఆ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ పోచమ్మ కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కాలనీ సమస్యలను పరిష్కరిస్తా : చల్లా నరసింహారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** మీర్పేట్ కార్పొరేషన్ పరిధిలోని నంది హిల్స్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి పనుల నిధుల మంజూరుకు కృషి చేస్తానని తెలిపిన టియుఎఫ్ఐడిసి చైర్మన్, రంగారెడ్డి డిసిసి అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి. నంది హిల్స్ కాలనీలో నెలకొన్న సమస్యలపై కాలనీ అసోసియేషన్ అధ్యక్షులతో పాటు కాలనీ వాసులతో కలిసి పర్యటించిన చల్ల నరసింహారెడ్డి కాలనీవాసులతో మాట్లాడుతూ రోడ్లు డ్రైనేజీ నిర్మాణాల కోసం ఆరు కోట్ల నిధులు, పార్కుల అభివృద్ధికి రెండు కోట్ల నిధులు మంజూరు చేయించి నంది హిల్స్ కాలనీని మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏడుదొడ్ల సురేందర్ రెడ్డి, పదవ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్ద పవన్ కుమార్, సిద్దాల శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ నాయకుడు చల్ల సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పల్లె పాండుగౌడ్, ముద్దగోని సూర్యనారాయణ, కాలనీ అధ్యక్షులు చల్ల సురేందర్ రెడ్డి, సెక్రటరీ కృష్ణారెడ్డి, ఇతర కాలనీల అధ్యక్షులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బిటి రోడ్డు పనులను పర్యవేక్షించిన దోమ మండల కాంగ్రెస్ నాయకులు

**దోమ మే (క్రైమ్ మిర్రర్):** పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి కృషితో దోమ మండల పరిధిలోని మోత్కూర్ గోన్య నాయక్ తాండకు ఒక కోటి 26 లక్షల నిధులతో వేస్తున్న బీటీ రోడ్డు నిర్మాణం పనులను దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి ఆధ్వర్యంలో బిటి రోడ్డు పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు నాయక్,దోమ మండలం మాజీ వైస్ ఎంపీపీ బంగ్లా యాదయ్య గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ గౌడ్,పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్,మోత్కూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్,రాఘవేందర్ రెడ్డి,రఘు, చంద్రకాంత్,సర్దార్, కైసర్,వ ఒరియు తాండ కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**దోమ మే (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామస్తులైన కొత్తపేట సాయికీర్తన భర్త రాఘవేందర్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి,మోత్కూర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఈ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు నాయక్,దోమ మండలం మాజీ వైస్ ఎంపీపీ బంగ్లా యాదయ్య గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ గౌడ్,పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్,మోత్కూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె ఆనంద్,గ్రామ కాంగ్రెస్ నాయకులు గోపాల్,రాఘవేందర్ రెడ్డి, చంద్రకాంత్,కైసర్, పాల్గొన్నారు.

## తాండూర్ నియోజకవర్గం నిరుద్యోగులకు సువర్ణ అవకాశం

**బషీరాబాద్ (క్రైమ్ మిర్రర్):** తాండూర్ నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులకు గొప్ప సువర్ణ అవకాశం గా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూర్ పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్ లో ఈనెల 29న ఉదయం 9 గంటల నుంచి 5 గంటల వరకు జరిగే మెగా జాబ్ మేళాను తాండూర్ నియోజకవర్గం నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగంచేసుకోవాలని బషీరాబాద్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాను తెలంగాణ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్ (ఈ జీ ఎం ఎం) సహకారంతో 50 కంపెనీలతో దాదాపుగా పది వేల ఉద్యోగాలు కల్పిస్తున్నారని అన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో విద్యా అర్హతగా పది,ఇంటర్,డిగ్రీ , పీజీ, బిటెక్ చదువుకున్న నిరుద్యోగులకు మార్కెటింగ్, ఐటీ, బ్యాంకింగ్, నర్సింగ్ తదితర రంగాలలో ఉద్యోగం కల్పిస్తారని తెలియజేశారు. ఈ అవకాశంతో నిరుద్యోగులు ఆయా రంగాలలో ఉద్యోగం పొంది ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. ఈ మంచి అవకాశాన్ని తాండూర్ నియోజకవర్గం లో నాలుగు మండలాల్లో యువత ముందుకు వచ్చి వారికి వచ్చిన అవకాశాన్ని వదులుకోవద్దని సూచించారు.





# తెలంగాణలో సంపద సృష్టిస్తాం

**నాగర్ కర్నూల్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి తోపాటు, సంపద సృష్టించి ఆ సంపాదన రాష్ట్రంలోని సబ్బండ ప్రజలకు పంచడమే ప్రభుత్వ ఏకైక లక్ష్యమని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అన్నారు. సోమవారం అచ్చంపేట నియోజకవర్గంలోని బల్మూరు మండలం గట్టు తుమ్మెన్ గ్రామంలో సబ్స్టేషన్ల పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై, మంత్రి జూపల్లి కృష్ణారావు ఎంపీ మల్లు రవి, స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ విద్యుత్ శాఖ సీఎం డి ముష్రాఫ్ అలీతో కలిసి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు. చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని మాజీ సీఎం కెసిఆర్ అన్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వంలో గత ప్రాజెక్టుల ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో కరెంట్ ఉత్పత్తి చేయడం జరిగిందని, యాదాద్రి భద్రాద్రి లో పవర్ ప్రాజెక్టుల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయలేకపోయారని సోనియాగాంధీ తీసుకు వచ్చిన విభజన చట్టం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో కరెంటు ఉత్పత్తి పుష్కలంగా జరుగుతుందని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తు తరాలకు 50 సంవత్సరాలకు 20వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసి, తెలంగాణ ప్రజలకు విద్యుత్ అందించే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా రాష్ట్రంలోని సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ నిరుద్యోగుల కొరకు రాజీవ్ యువ వికాస కల్ప స్కీం ద్వారా 9000 కోట్లు మంజూరు చేస్తూ, నిరుద్యోగుల ఉపాధి కల్పన కోసంసీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, గత ప్రభుత్వం నిరుద్యోగ యువత పట్ల పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన ఆరోపించారు . ఉమ్మడి జిల్లా లో పెండింగ్లో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసి బీడుగా మారిన ప్రతి ఎకరాకు గుంటకు సాగు నీళ్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం ఏకైక లక్ష్యం అన్నారు. ఎన్ని అవాంతరాలు ఏర్పడ్డ రాష్ట్రంలోని కటిక పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామన్నారు. అదేవిధంగా ఎక్సైజ్ శాఖ, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలో 43 కోట్ల రూపాయలు వెచ్చించి నూతన సబ్ స్టేషన్ లకు శంకుస్థాపనలుచేయడంఅభినందనీయమన్నారు. అదేవిధంగా నేరుగా రైతులకు డిస్కో ద్వారా 150 ట్రాన్స్ఫార్లను అందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మాచారం గ్రామంలో ఇందిరా సౌరగిరి జలవికాసం ద్వారా పట్టాలు పొందిన పోడు భూములకు వ్యవసాయం చేసుకునే విధంగా డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ఉద్యానవనం పండ్ల తోటలు వేసుకుని అభివృద్ధి చెందే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 12600 కోట్లు వెచ్చించి ఇందిరా సారా గిరి జలవికాసం డిక్లరేషన్ విడుదల చేయడం జరిగింది ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలో 43 కోట్ల రూపాయలు వెచ్చించి, నూతన సబ్ స్టేషన్ల కొరకు నిధులు మంజూరు చేయడంతో పాటు శంకుస్థాపనలు చేసుకోవడం ద్వారా రెప్పపాటు కరెంట్ కూడా కరెంటు పోకుండా రైతులు పంటలు సాగు చేసుకుంటారని ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా ఉమామహేశ్వర లిఫ్టు లో భాగంగా నష్టపోతున్న భూ నిర్వాసితులకు రైతులకు నష్టపరిహారం ఎక్కువ వచ్చే విధంగా డిప్యూటీ సీఎం కృషి చేయాలని ఆయన సభాముఖంగా కోరారు. అదేవిధంగా అచ్చంపేట నియోజకవర్గంలో డివిజన్ ఇరిగేషన్ శాఖ కార్యాలయాన్ని నిర్మించాలని ఆయన డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి, మైనార్టీ చైర్మన్ కొత్వాల్, డిసిసి బి బ్యాంక్ చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్, ఎస్పీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్,అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ బస్సులో కనిపించని ఫాస్ట్ యాడ్ కిట్స్!

**-ఆర్టిసి బస్సు టైర్ కింద పడ్డ మహిళాకు గాయాలు**

**-చికిత్స కోసం పరుగులు తీసిన స్థానికులు!**

**తాండూర్ (క్రైమ్ మిర్రర్):** ఆర్టీసీ బస్సులలో ఏర్పాటు చేసే ఫాస్ట్ యాడ్ కిట్స్ బాక్స్ లు ఖాళీగానే దర్శనమిస్తున్నాయి. అందులో కనీసం ప్రథమ చికిత్స కు కావలసిన ఆయింట్మెంట్ పట్టీలు కూడా కనిపించడం లేదు. తాజాగా తాండూరు మండలం కరన్ కోట్ గ్రామంలో ఆర్టీసీ బస్సు టైర్ కింద పడి ఓ మహిళకు తీవ్ర గాయాలు అయినా ఘటన ఆదివారం జరిగింది. ఇట్టి సందర్భాలలో కనీస ప్రథమ చికిత్స అందించడం కోసం ఆర్టీసీ బస్సులలో ఏర్పాటుచేసిన ఫాస్ట్ ఆడ్ కిడ్స్ బాక్సులో గాయనికి కట్టవలసిన పట్టీలు, అయిట్ మెంట్ అందుబాటులో ఉండవలసి ఉంది. కానీ అవి ఏమీ కూడా లేక పోవడంతో తీవ్ర రక్తస్రావంతో ఉన్న ఆ మహిళకు కనీసం ప్రథమ చికిత్స చేసేందుకు స్థానికులు పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆర్టీసీ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా బస్సులోని ఫాస్ట్ యాడ్ కిట్స్ బాక్స్ కాళీగానే దర్శనమిస్తుంది. ప్రస్తుతం కొత్త బస్సులలో నైనా ఫాస్ట్ యాడ్ కిట్స్ బాక్సులలో ప్రథమ చికిత్స అందించే సౌకర్యం కల్పించాల్సిందిగా ఆర్టీసీ యాజమాన్యాన్ని ప్రయాణికులు కోరుతున్నారు.




## మైల్వార్ గ్రామంలో చెక్ పోస్టును ప్రారంభించిన ఎస్ఐ పి శంకర్

**బషీరాబాద్(క్రైమ్ మిర్రర్):** బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామం కర్ణాటక సరిహద్దు ఉన్నందున బక్రీద్ పండుగ సందర్భంగా సోమవారం రోజు ఎస్ ఐ పి శంకర్ చెక్ పోస్ట్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంలో ఎస్ఐ పి శంకర్ మాట్లాడుతూ మైల్వార్ గ్రామం కర్ణాటక సరిహద్దు ఉన్నందున ఆవులను లేగ దూడలను, ఎద్దులను, బక్రీద్ పండుగ సందర్భంగా రవాణా చేస్తూ ఉంటారు పర్మిషన్ ఉంటేనే వెటర్నరీ డాక్టర్ నిబంధనలు పాటించి రవాణా చేయాలంటే వాహనాలకు అన్ని విధాలుగా పత్రాలు ఉండాలి లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు చెక్పోస్ట్ దగ్గర హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్స్ బక్రీద్ ఫెస్టివల్ అయినంతవరకు బందోబస్తు ఏర్పాటు ఉంటుందని ఎస్ఐ తెలిపారు.